వార్త

16 Dec 2025 - Page 8

# నాణ్యమైన విద్య విలువైన జీవితానికి పునాది



**అద్దంకి, డిసెంబరు 15,ప్రభాతవార్త**

అద్దంకి మండలం ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో "కెరియర్ గైడెన్స్" కు సంబంధించి ఓ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హైదరాబాద్ లోని "గోపాల్స్" అనే సంస్థ సభ్యులు జై శివకుమార్ విచ్చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులుమాట్లాడుతూ "ప్రాథమిక స్థాయి నుండి విద్యార్థుల అభిరుచికి అనుగుణంగా కోర్సును ఎంచుకోవటమే గాక, అందులో పూర్తి స్థాయి పరిజ్ఞానాన్ని పొందడం ద్వారా మంచి కెరీర్ వైపు జీవితాన్ని మలుచుకోవచ్చు" అని అన్నారు ముఖ్యఅతిథిగా విచ్చేసిన జె శివకుమార్ మాట్లాడుతూ " పరీక్షలు ర్యాంకుల లక్ష్యం కాకుండా ప్రతి విషయంలో పూర్తి నాణ్యమైన అభ్యసనం , అధ్యయనం ఉంటే విలువైన పనిలో ఉద్యోగంలో ఉత్తమంగా రాణిస్తూ దేశానికి మంచి సేవలు చేయడం ద్వారా విద్యార్థులు ఉత్తమ పౌరులుగా రాణిస్తారని" అన్నారు. అంతేకాక ఈ విషయాలకు సంబంధించి పాఠశాల విద్యార్థులను ప్రత్యక్షంగా చర్చలో పాల్గొనే లాగా పలు ప్రశ్నలతో వారి మనోభావాలను వ్యక్తిపరిచేలాగా చక్కని ప్రసంగం కొనసాగింది. జీవితంలో కాలం విలువను, చదువు గొప్పతనాన్ని, జీవనశైలిని వివరిస్తూ పిల్లల సహజ తప్పిదాలను వారికి వారే గుర్తుపట్టేలాగా అందర్నీ ఆకట్టుకునేలా పలు ఉదాహరణతో పిల్లలు విద్య పట్ల, విలువల పట్ల అవగాహన కలిగే విధంగా ప్రసంగించారు. పేరుతో పాటే ఉత్తమ రైతుగా సేంద్రియ ఎరువులు వాడకుండా పండిస్తూ అందరికీ ఆదర్శంగా నిలిచిన గోవాడ గ్రామానికి చెందిన నరిసెట్టి రమేష్ బాబు వ్యవసాయం గురించి, రాబోయే కాలంలో వచ్చే సమస్యల గురించి వివరించారు. అనంతరం వీరు ఇరువురిని పాఠశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు.అదేవిధంగా పాఠశాలలో ప్రతిభను కనబరిచిన పదవ తరగతి విద్యార్థులు అశోక్ బాబు, వైష్ణవి, విజయ్ కుమార్‌ను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రసాద్, చందలూరు నారాయణరావు, బండినాగేశ్వరరావు, కృష్ణారావు, ఖాదర్‌బాషా, సంధిరెడ్డి శ్యామల తదితరులు పాల్గొన్నారు.